UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242; Fax No: 27650366; email:aputf2000@yahoo.com

President : I.VENKATESWARA RAO 9490300570 — General Secretary : P.BABU REDDY 9490300650

| Honry.President | Associate President | Associate President | Treasurer |
|---|---|---|---|
| N.NARASIMHUDU | K.VIJAYAGOWRI | N.VENKATESWARLU | K.SANJEEVA REDDY |
| 9948235614 | 8985383255 | 9177434213 | 9490300639 |


ప్రచురణార్థం — తేది.14.08.2015

## 3428 పాఠశాలలను పూర్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మార్చుతూ జి.ఓ.53 ఉత్తర్వులు విడుదల - యుటియఫ్

పాఠశాల విద్యాశాఖ 2015-16 విద్యా సంవత్సరంలో 3428 హైస్కూళ్ళను పూర్తిగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మారుస్తూ జి.ఓ.ఎం.ఎస్.53, తేది:14.08.2015ను విద్యాశాఖ కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ఉత్తర్వులు విడుదల చేశారు.

- 2014 -15 డైస్ లెక్కల ప్రకారం మొత్తం 4976 ఉన్నత పాఠశాలల్లో (ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్) 3428 పాఠశాలల్లో ఇంగ్లీష్ తెలుగు మీడియం సమాంతర తరగతులు నిర్వహిస్తున్నారు.
- ఈ పాఠశాలల్లో 13 లక్షల 39 వేల 180 మంది విద్యార్థులు వుండగా వీరిలో 4,20,066 (31.36%) మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం చదువుతున్నారు.
- గ్రామీణ ప్రాంతంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంగ్లీష్ మీడియం కావాలని ప్రైవేట్ పాఠశాలల్లో చేరుస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడంకోసం 3428 పాఠశాలలను పూర్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మారుస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.
- మొదటి విడతగా 100 మందికంటే ఎక్కువ విద్యార్థులున్న పాఠశాలలను పూర్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మారుస్తారు. ఈ పాఠశాలలో వున్న తెలుగు మీడియం తరగతులను 2 కి.మీ. లోపల వున్న హైస్కూళ్ళకు తరలిస్తారు.
- 2 కి.మీ. లోపల ఉన్నత పాఠశాల లేకపోతే దగ్గరలోవున్న ప్రాథమికోన్నత పాఠశాలను హై స్కూలుగా అప్‌గ్రేడ్ చేసి తెలుగు మీడియం విద్యార్థులను ఆ పాఠశాలకు తరలిస్తారు.
- ఒక గ్రామ పంచాయితీలో/లోకేషన్‌లో వున్న బాలురు, బాలికల పాఠశాలల్లో ఒక దానిని పూర్తి ఇంగ్లీష్ మీడియంగా మారుస్తారు. రెండవది తెలుగు మీడియం పాఠశాలగా వుంటుంది.
- ఈ విద్యాసంవత్సరంలో ఇంగ్లీష్ మీడియంలోకి మార్చబడిన పాఠశాలలో 6,7 తరగతులలో ఇంగ్లీష్ మీడియం మాత్రమే బోధిస్తారు. 9,10 తరగతులు రెండు మీడియంలలో వుంటాయి. ఉపాధ్యాయులను ఆ మేరకు సర్దుబాటు చేస్తారు.
- ఇంగ్లీష్ మీడియం నేపథ్యం ఉన్న ఉపాధ్యాయులను ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళకు తరలిస్తారు.
- ఇంగ్లీష్ మీడియంలో బోధనా సామర్థ్యం పెంచేదానికి యునిసెఫ్, బ్రిటీష్ కౌన్సిల్, ఇంగ్లీష్ & ఫారన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ, రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సహకారం తీసుకుంటారు.

- రాబోయే వేసవి సెలవుల్లో వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.
- రాబోయే డిఎస్సీలలో 3 స్థాయిల్లో ఇంగ్లీష్ మీడియం ఉన్న వారిని రిక్రూట్ చేస్తారు.
- ఇంగ్లీష్ ట్రైనింగ్ ఇచ్చేదానికి డైట్స్ సన్నాహాలు చేయాల్సి వుంటుంది.
- స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం స్థాయి పెంచిన అప్‌గ్రేడేడ్ ప్రాథమికోన్నత పాఠశాలలకు టీచర్లను కేటాయిస్తారు.
- హైస్కూళ్ళలో స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని బట్టి ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తారు.
- డిగ్రీ, పి.జి. స్థాయిలలో ఇంగ్లీష్ మీడియం నేపథ్యం వున్న ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు ప్రాధాన్యత ఇస్తారు.
- ఇంగ్లీషు బోధనలో ఉపాధ్యాయులకు విడతల వారీగా సంవత్సరంలో 15 రోజులు శిక్షణ యిస్తారు. ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు అవసరమైన పోస్టులు యివ్వబడతాయి, ఖాళీలు ఉంటే అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమిస్తారు.

**పరీక్షా విధానంలో కూడా మార్పు**

పరీక్ష విధానంలో కూడా మార్పులు చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 6,7,8 తరగతుల ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 75% తెలుగు మీడియంలోను, 25% ఇంగ్లీషు మీడియంలోను పరీక్షలు వ్రాయవచ్చు. 2016-17 సంవత్సరంలో 50% ఇంగ్లీషు మీడియం, 50% తెలుగు మీడియం లోను, 2017-18 సంవత్సరంలో 75% ఇంగ్లీషు మీడియం, 25% తెలుగు మీడియంలోను పరీక్షలను వ్రాయవచ్చు. 9,10 తరగతుల విద్యార్థులు తెలుగు మీడియంలో పరీక్షలు వ్రాయ వచ్చు. తెలుగు మీడియం చదవాలనుకొనే విద్యార్థులు తెలుగు మీడియం పాఠశాలకు మారవలసి వుంటుంది.

**(ఐ.వెంకటేశ్వరరావు)**
అధ్యక్షులు

**(పి.బాబురెడ్డి)**
ప్రధానకార్యదర్శి